

బతుకమ్మ అంటే బతుకునిచ్చే తల్లి



బతుకమ్మ అంటే బతుకునిచ్చే తల్లి అని అర్థం. అలాంటి తల్లిని రంగురంగుల పూలతో అలంకరించి, పూజించి ఆడిపాడటం మహిళలకు దక్కిన అరుదైన గౌరవం. ఇలాంటి పండుగ జరుపుకోవటం జరుపుకోటం నా అదృష్టం. ప్రపంచంలో పూలనే పూజించే అరుదైన పండగ బతుకమ్మ పండగ.

– పద్మ ప్రభుత్వ ఉద్యోగి, జగిత్యాల

కోలలు,కొత్త బట్టలు బతుకమ్మ



బతుకమ్మకు మహిళల గౌరవానికి ప్రతీక. పుట్టింటి నుంచి మెట్టింటికి వచ్చిన మహిళలకు బతుకమ్మ పండుగకు పుట్టింటి వారు కోలలు, కొత్త బట్టలు, పిండి వంటలు తేవడం పూర్వం నుంచి సాంప్రదాయంగా వస్తుంది. పుట్టింటి వారు తెచ్చిన కోలలు కొత్త బట్టలతో మహిళలు ఎనలేని సంతోషంతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారు.

– వాణి జగిత్యాల

బతుకమ్మ పండగ అంటే ఇష్టం



బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలు సెలవులకు అమ్మమ్మ ఇంటికి చేరుకుని బంధువులు చుట్టుపక్కల వారితో ప్రతిరోజు బతుకమ్మ సంబరంగా జరుపుకుంటాం. కొత్త బట్టలు, ఆత్మీయులు కలిసి బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారు.

– హర్షిణి, విద్యార్థిని జగిత్యాల

కంకర పోశారు.. తారు మరిచారు..



కథలాపూర్: మండల కేంద్రం నుంచి దూలూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల్లో రెండు నెలల క్రితం కంకర పోసి వదిలేశారు. ఈ కంకర రాళ్లు రోడ్డుపై తేలడంతో వాహనాలపై వెళ్లేవారికి ఇబ్బందిగా మారింది. కాలినడకన వెళ్లేవారికి గుచ్చుకుంటున్నాయని పలువురు వాపోతున్నారు. బైక్‌లపై వెళ్లే టైర్లకు గుచ్చి పంక్చర్ అవుతున్నాయని పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు చొరవ చూపి కంకర రాళ్లు పోసిన చోట చదును చేయించి తారు పోయించాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

యువకుల శ్రమదానం



మల్లాపూర్: మండలంలోని మెట్‌పల్లి–మల్లాపూర్ ప్రధాన రహదారి మార్గంలో సిరిపూర్ శివారులో నిర్మించిన రోడ్డు గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి గుండా ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలలో వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో గ్రామానికి చెందిన యువకులు గుంతలు పడ్డ రోడ్డును మరమ్మతు చేసేందుకు నడుంబిగించారు. రెండు గంటల పాటు దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతు చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు, మండల వాసులు వారికి అభినందనలు తెలిపారు.

బాల త్రిపుర సుందరిగా దుర్గాదేవి

జగిత్యాలరూరల్/జగిత్యాలటౌన్/రాయికల్/పెగడపల్లి/గొల్లపల్లి/సారంగాపూర్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గమాత మండపాల్ల మంగళవారం దుర్గ మాత బాలత్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రాయకల్, పెగడపల్లి, గాయత్రిదేవిగా, కొన్ని చోట్ల గాయత్రిమాతగా, బ్రహ్మచారిణిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు, భవాని దీక్షా పరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వాసవీమాతకు పూజలు

గొల్లపల్లి: గొల్లపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ మాతకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.





లక్ష్మీదేవిపల్లిలో భక్తులు, భవానీ దీక్షాపరుల పూజలు



పెగడపల్లిలో భక్తుల పూజలు



గొల్లపల్లిలో వాసవీమాతకు పూజలు

సెల్‌ఫోన్ మోజులో పడి చదువులో వెనకడుగు

కోరుట్ల: ప్రజలు సెల్‌ఫోన్ మోజులో పడి పుస్తక పఠనంలో వెనుకడుగు వేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్ అన్నారు. పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం నవచేతన సంచార పుస్తకాలయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్, కృష్ణారావులు మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి , జ్ఞానానికి, చైతన్యానికి పుస్తకాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అంజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, సంచార పుస్తకాలయ ఇన్‌చార్జి సీహెచ్ గోపాల కృష్ణ, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్ర శేఖర్, టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంగోపాల్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ మెంబర్ రంగారావు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



సంచార పుస్తకాలయం ప్రారంభిస్తున్న కమిషనర్

సీసీరోడ్డు, డ్రైనేజీ పనులకు భూమిపూజ

కథలాపూర్: మండలంలోని పెగ్గెర్లలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు మంగళవారం ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు. ఎస్సీ కాలనీలో అభివృద్ధి పనులకు రూ. 9 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కారపు గంగాధర్, మార్గం శ్రీనివాస్, నాయకులు గంగారాం, బొర్రన్న, బలరాం, నర్సయ్య, లవకుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు



ధర్మపురి: మంత్రి కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

జగిత్యాలరూరల్: మండలంలోని ధరూర్ గ్రామ శివారులో రెడ్డి సంక్షేమ సంఘం కల్యాణ మండపంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

కోరుట్ల: పట్టణంలోని బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



కోరుట్లలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో వేడుకలు

మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ

ధర్మపురి: బతుకమ్మ వేడుకల్లో మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మగా పట్టణంలోని బ్రాహ్మణ వీదులు, కాశెట్టివాడ, తోట్లవాడల్లో సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి సతీమణి కాంతాకుమారి, మహిళలు పాల్గొన్నారు.



జగిత్యాల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సంబరాలు

మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

కథలాపూర్: మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్రవంతి అన్నారు. మంగళవారం కథలాపూర్ మండలం అంబారిపేటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు 'పోషణ్ మహోత్సవం' కార్యక్రమం నిర్వహించారు. ఏఏ పదార్థాల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయో మహిళలకు అవగాహన కల్పించారు.అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

మల్లాపూర్: పౌష్టికాహారంతో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్య వంతులవుతారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, పీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ వాహిని అన్నారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు గర్భిణులు, బాలింతలకు వారు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



పోషకాహారం గురించి వివరిస్తున్న సూపర్‌వైజర్

మహిళలకు వైద్య శిబిరాలు

కథలాపూర్: మహిళలు ఆరోగ్యం కోసమే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారులు సందీప్‌కుమార్, హరిత తెలిపారు. మండలంలోని అంబారిపేట పీహెచ్‌సీలో మంగళవారం 'స్వస్థ నారీ– సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో వైద్య నిపుణులతో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 135 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు దీపక్, రచన, నర్సింగ్ ఆఫీసర్ రాధ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మల్లాపూర్: మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్చన అన్నారు. మంగళవారం మల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ డింపుల్, మండల వైద్యాధికారి డాక్టర్ వాహిని మహిళలు, రోగులను పరీక్షించారు. 156మంది ని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌వో రామ్మోహన్, హెల్త్ సూపర్‌వైజర్లు శకుంతల, విజయ, డాక్టర్లు పవన్‌కుమార్, మౌనిక, సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కుల వృత్తిదారులను ఆదుకోవాలి

మెట్‌పల్లి: విశ్వబ్రాహ్మణ కుల వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని సంఘ నాయకుడు విశ్వనాథుల పుష్పగిరి అన్నారు. ఆదిలాబాద్ నుంచి అసెంబ్లీ వరకు చేపట్టిన పాదయాత్ర మంగళవారం మెట్‌పల్లికి చేరుకుంది. వారికి స్థానిక సంఘం అధ్యక్షుడు కొండా మురళి, సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందజేయాలని, విశ్వబ్రాహ్మణ పురోహితులకు ఆలయాల్లో అవకాశమివ్వాలని, కులవృత్తుల్లో నైపుణ్యం కోసం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని పాదయాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, ఈశ్వర్, కుమార్, అందె మారుతి, అశోక్ తదితరులున్నారు.



పాదయాత్ర చేస్తున్న వారితో నాయకులు

'రూ.2 లక్షల కోట్ల నగదు ఎక్కడ?'

ఇబ్రహీంపట్నం: బీజేపీ నాయకులు చెప్పినట్లుగా జీఎస్టీ భారం తగ్గడంతో ప్రతీ కుటుంబానికి రూ. 15వేలు మిగులుతున్నాయని 2017 నుంచి 2025 వరకు కోరుట్ల నియోజకవర్గంలో 90 వేల కుటుంబాల డబ్బులు ఏమయ్యాయని, 8ఏళ్లుగా రూ.15వేల చొప్పున రూ.2లక్షల కోట్లు ఏం ఖర్చు చేశారని, బీఆర్‌ఎస్ నాయకుడు బట్టు శేఖర్, ఎంపీ రఘునందన్‌రావును ప్రశ్నించారు. మంగళవారం మండలకేంద్రంలో మాట్లాడారు. నిరుపేదల నుంచి మధ్యతరగతి కుటుంబాల నుంచి దొచుకొని వ్యాపారవేత్తలకు రూ.12 లక్షల కోట్లు రుణమాఫీ చేశారని, బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయించి తమని దోచుకుంటున్నారన్నారు.

మహిళలందరికీ చీరలు పంపిణీ చేయాలి

కోరుట్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం మహిళలందరికీ చీరలు పంపిణీ చేయాలని నేషనల్ హాకర్స్ ఫెడరేషన్ యూనియన్ అధ్యక్షుడు షాహిద్ సీఎంకు లేఖ పంపారు. స్థానిక కూరగాయల మార్కెట్‌లో కూరగాయలు అమ్మే మహిళలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి అబ్దుల్ ముసావీర్, బాబా, మల్లవ్వ, బాలక్క, లక్ష్మి, హనుమక్క, రెహమాన్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పొలస్తేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా కొండాల్‌రావు



కొండాల్‌రావు

జగిత్యాలరూరల్: మండలంలోని పొలాస పొలస్తేశ్వర స్వామి ఆలయ కమిటీ కార్యవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శైలజ రామయ్యార్ ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల పాటు కార్యవర్గం పని చేస్తోంది. చైర్మన్‌గా మర్రిపల్లి కొండాల్‌రావు, ధర్మకర్తలుగా రంగు రాజయ్య, అనుపురం సత్యనారాయణ, కొండపల్కల వనిత, భారతపు భూమయ్య, పుట్ట నాగరాజు, రామజోగ్వల గోవర్ధన్‌ను ఎక్స్ అఫీషియో మెంబర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కాంగ్రెస్ లీగల్ సెల్ కార్యవర్గం నియామకం



నియామక పత్రం అందిస్తున్న నర్సింగరావు

కోరుట్ల/మెట్‌పల్లి: కాంగ్రెస్ లీగల్ సెల్ నియోజకవర్గ కార్యవర్గాన్ని మంగళవారం నియమించారు. కన్వీనర్‌గా పట్టణానికి చెందిన ఎండీ రజాక్, కో కన్వీనర్లుగా కస్తూరి రమేశ్, మన్నె గంగాధర్, జాయింట్ కన్వీనర్లుగా వంగ వేణు, నేరేళ్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా నల్ల రాజేందర్, జాయింట్ సెక్రటరీలుగా గజ్జి గంగారాం, మద్దుల రోజాను నియమించారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు వారికి నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఏజీపీ అబ్దుల్ హఫీజ్, నాయకులు కోటగిరి వెంకటస్వామి, తెడ్డు ఆనంద్, తుమ్మనపల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య మిత్రుల కుటుంబాలకు చేయూత



చిన్నారులకు నగదు అందిస్తున్న మిత్ర బృందం

మేడిపల్లి: భీమారం మండలంలోని మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాలలో 1995–96 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ముగ్గురు చనిపోగా, వారి కుటుంబాలు ఆర్థిక పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, తెలుసుకున్న పూర్వ విద్యార్థులు, తమ స్నేహితుల కోసం దాతృత్వాన్ని చాటుకున్నారు. తలా కొంత డబ్బులు జమచేసి మూడు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో 1995–96 సంవత్సర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యానిధి పథకానికి గడువు పొడిగింపు

జగిత్యాల: అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025–26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వం విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద రూ.20 లక్షల స్కాలర్‌షిప్ అందజేస్తుందన్నారు. యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనెడా, సింగాపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్‌లో చదవాలనుకునే వారికి నవంబర్ 19 వరకు గడువు పొడగించిందని తెలిపారు. ఆసక్తి గల వారు www.telangana.epass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నర్సింహులపల్లెలో హైమాస్ట్ లైట్లు ప్రారంభం



హైమాస్ట్ లైట్లు ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లెలోని మడేలేశ్వరస్వామి ఆలయ ఆవరణలో, పెద్దవాడలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నిధులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆడెపు నర్సయ్య, సీపతి రమేశ్, నారపాక అశోక్, మామిడిపెల్లి లింగన్న, శీలం రవి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా మహేంద్రనాథ్



కమిషనర్‌ను కలిసిన మహేంద్రనాథ్, న్యాయవాదులు

జగిత్యాలజోన్: జగిత్యాల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా జగిత్యాల బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది సిరిపురం మహేంద్రనాథ్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, మంగళవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. మూడేళ్ల పాటు ఈ పదవీలో కొనసాగుతారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్‌ను జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాచకొండ శ్రీరాములు, అందె మారుతి అభినందించారు. అనంతరం జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందనను మర్యాదపూర్వకంగా న్యాయవాదులతో కలిశారు.

క్లుప్తంగా

కల్వర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



రోడ్డు పనులు పరిశీలిస్తున్న జీవన్‌రెడ్డి

రాయికల్: మండలంలోని అల్లీపూర్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు ఎగ్గల్ చెరువు కల్వర్టు తెగిపోవడంతో మంగళవారం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పరిశీలించారు. వెంటనే ఎగ్గల్‌చెరువుకు మరమ్మతు పనులు చేపట్టాలని, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఫోన్లో కోరారు. ఆయన వెంట నాయకులు అత్తినేని గంగారెడ్డి, ఎంబారి రమేశ్, అత్తినేని రాజన్న, శ్రీనివాస్‌రావు, దేవి, ఎంబారి సురేశ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు



అక్రమ షెడ్డును తొలగిస్తున్న అధికారులు

జగిత్యాలటౌన్: దేవాలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలుంటాయని దేవాదాయశాఖ ఈవోలు సురేందర్,అనూష హెచ్చరించారు. జగిత్యాల పట్టణం వాణినగర్‌లోని సర్వేనంబర్ 171లోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయ భూమిలో గంగారాజం అనే వ్యక్తి అక్రమంగా వేసిన రేకుల షెడ్డును మంగళవారం అధికారులు జేసీబీతో తొలగించారు. దేవాలయ భూముల ఆక్రమణకు ఎవరైన ప్రయత్నిస్తే కఠిన శిక్షలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక అధికారులు పి వామన్‌రావు, అనూష, ఎస్.సురేందర్,వెంకన్న, విక్రం,సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో అన్ని రకాల వ్యాధులకు చికిత్స



హెల్త్ క్యాంపును ప్రారంభిస్తున్న అనిత

జగిత్యాలటౌన్: ఆయుర్వేద వైద్యంతో అన్ని రకాల జబ్బులు నయమవుతాయని ఆయుర్వేదిక్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ జె అనిత తెలిపారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జగిత్యాల అంగడి బజారులో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపును వైద్యురాలు అనిత ప్రారంభించారు. హెల్త్ క్యాంపులో భాగంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డా సరిత, డీపీఎం జి శివకుమార్, మాజీ కౌన్సిలర్ ఎ లిగేటి నర్సయ్య, ఫార్మాసిస్టులు జలందర్, విజయ్,నాగరాజు, రమేశ్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల శ్రమదానం



పరిసరాలు శుభ్రం చేస్తున్న ఆటోడ్రైవర్లు

కోరుట్ల రూరల్: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లు మున్సిపల్ పరిధిలోని యెఖీన్‌పూర్‌లో మంగళవారం పరిసరాలను శుభ్రం చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకూ ప్రతీ రోజు రెండు గంటలు స్వచ్ఛతాహీ సేవా నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మహేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బస్‌చార్జీలను తగ్గించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ధర్మపురి: దసరా సందర్భంగా ప్రభుత్వం పెంచిన బస్‌చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్‌చేస్తూ బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం సమర్పించారు.